# మార్పు

శ్రీ పినిశెట్టి శ్రీరామమూర్తి

★

ఇన్స్…భరించడం కష్టం—ఎంతకాలం. ప్రకృతుని చూస్తే—ప్రాణాలు లేచొస్తున్నాయి. ప్రేమతీగె పెంపొందుతూంది. అబ్బా— అదుగో శశాంకమణి చక్కగా నాకేసేచూస్తూ—నీభావం గ్రహించా అని నవ్వుతోంది. చూడు గోదావరి తరంగాలు…కాదు, నాహృదయ సముద్రతరంగాలు. ఎంత అందం. ఎంత మృదుత్వం…ఎంత సున్నితం…ఎంత శోయగం…ఆమల్లెపువ్వు. కాదు—నాహృదయ కమలం: ఏలా వికసిస్తూందో—ఆసువాసన ఎంత మధురంగా విరజిమ్ముతూందో అయ్యో కళ్లు తేలిపోతున్నాయి. ప్రేమమైకం…బంధించా యిప్పటివగకూ నా సున్నితమనసుని కఠినంగా—అంటకుండా చేశా. ఆకామాన్ని అన్యాయంగా—ఎందుకూ సంఘాన్ని లెక్కచేయకుండా పునర్వివాహ ప్రయత్నాలు మా నాన్న చేస్తాడని, ఏంలాభం. ఎన్నాళ్లుచూసినా—ఆయన మనస్సులోకి ఆతలంపే రావడంలేదు. యిప్పటికి నాలుగేళ్లయింది పుష్పవతి అయి. ఎందుకూ—అన్నతుంటే ఆవేదనా తరంగాలొచ్చి…నన్ను తబ్బిబ్బు చేస్తున్నాయి. పుట్టిన పదేళ్లకే పెళ్ళి—పెళ్ళి అయిన రెండో సంవత్సరానికీ విధవను. అభాగినిని ఛీ! ఛీ! ఎందుకూ నేపుట్టడం—చావడానా్కి—యీమధ్య సౌందర్యం…సౌఖ్యం…అనుభవించడానికి అరహత లేదూ—? ఎందుకు లేమా ఉంది. నేనేంతప్పుచేశా…చిన్నప్పుడే పెళ్లిచేయమని పోరెట్టేనా? లేదు. ఆయన నన్ను ముట్టకుండా పోయిన్నాడు—మళ్లీ పెళ్లిచేస్తానంటే వద్దన్నా నా—ఏదీలేదు. యిది అన్యాయం…ద్రోహం…నన్నూ ఒకచెట్టులా పడిఉండమనా—అయితే చెట్టుకూడా పుష్పించడం ఫలించడం అంటూవుంటుందే—సరే ఒక పక్షిని…అదుగో ఎదురుగా ఆ మామిడితోపులో గూడెట్టుకొని ప్రియునికేసి ఏలా పరికించి చూస్తుందో ప్రేమామణిపక్షి—పక్షికన్నా యింకేముంది ఒకరాతిబండను. అయ్యో యీ కాళ్ళు యీచేతులు యీఅందంగా నన్నెదిరిస్తూన్న నడుజవ్వనం…యివ్వన్ని—వృథా కాదు, కాదు. నేను ఒక మానవజాతికి చెందిన స్త్రీనే నాకూ హృదయం, ప్రేమ, ఆశా—అన్నీ నాలో నిబిడీకృతమైఉన్నాయి. నాకూ యీప్రపంచ ప్రకృతి సౌందర్యాన్ని పొందటానికి ఆశఉంది, అరహతకూడా ఉంది.

లేని రోగం…ఉన్న రోగమే: విరహం. వెర్రాడు మానాన్న నావాలకంచూసి డాక్టర్ని పిలచాడు. ఆడాక్టరువచ్చి నన్ను పరీక్షిస్తూ నాకేసి ఒక్కసారి చూశాడు. అతని కళ్లల్లో చక్కని తేజస్సు గోచరమయింది. నేనూ చూశా నాచూపులో ఏంచూశాడో అలాగేచూడ్డం ప్రారంభించాడు. యిద్దరి చూపులూ ఏకాగ్రతగా అలాగే ఒకనిమిషంవరకూ ప్రేమమిళితంగా చూశాయి. అప్పుడే యిద్దరి పెదాలంటా—చక్కని చిరునవ్వు తొణుగుల్లాడుతోంది. అయితే నేం నాలోఉన్న రోగం ఆడాక్టరు ఆనా ప్రేమ…అప్పుడే కాదు, పూర్తిగా గ్రహించాడు. ఏదో మందిస్తున్నా అనే మిసమీద నన్నుచూడ్డానికి రోజూ మాయింటికొస్తూయుండేవాడు. మాయిద్దరిలో అప్పుడే క్రొత్త మార్పు కనుపించింది. అతన్ని చూడ్డంలోనే నాలో ఉల్లాసతరంగం ఉబికి పైకివచ్చేది. ఎన్నాళ్లు యిలా నాపరికం అనుకున్నా— నేనేసహసించా— నాప్రేమ ఒక ఉత్తరంద్వారా తెలియపర్చా—అందుకూ ఆయనా ఒప్పుకున్నట్టు తలవూపాడు. ఉత్తరాలూ గుప్పాడు; దాంతో నాకు మరింత ఆనందం కల్గింది అతనికీ పెళ్లి కాలేదటని తెలిసి.

ఊఁ—అంటే ఊఁ—అనుకున్నాం. అందచందాలకు— తెలివి తేటలకూ—యిద్దరిదీ సమానచేయే—అయితే నేం:—మాయిద్దరకూ ఒక్కటే తేడా—కులం—దాని కేంలే—

*

నాకు యిప్పుడు తెలిసింది భార్యాభర్తల్లోవుండే ఆనందం. వారులేనిదే నాకు ప్రపంచంలేదు. నేను లేనిదే వారికీ శూన్యంలాగే తోస్తోంది. అంత ప్రేమోన్నతి శిఖరభాగానున్నాం.

ఇంతకూ ఈమార్పుకు కారణం చిన్నతనాన్నే పెళ్లిచేసుకొని పరలోకానికి వెళ్లిన ఆయనగారిదా? లేక చిన్నప్పుడే పెళ్లిచేసిన నా తల్లిదండ్రులదా?— నా జవ్వనాన్ని వృథాచేయకుండా మరొకిన్ని చేసుకున్నాదా?— మళ్ళీ పెళ్లిచేస్తే— మాయలోకం…పది మందీ పలకరిస్తారా— నేను వప్పుకుంటానా—అని గర్జించే సంఘభల్లూకానిదా? ఆలోచించండి.